ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 14 .11.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. బిహార్ లో 243 శాసనసభ స్థానాల్లో ఓట్ల్ లెక్కింపు కొనసాగుతున్నది. ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించే దిశగా సాగుతోంది.
2. 7 రాష్ట్రాల్లోని 8 శాసనసభ స్థానాల్లో ఓట్ల లెక్కింపు జరుగుతున్నది. కడపటి సమాచారం అందే సమయానికి బీజేపీ, కాంగ్రెస్ రెండు చోట్ల, జేఎంఎం, ఆమ్ ఆద్మీ, మిజో నేషనల్ ఫ్రంట్, పీడీపీ ఒక్కో చోట ఆధిక్యంలో ఉన్నాయి.
3. ఈ రోజు ప్రపంచ మధుమేహ దినాన్ని పాటిస్తున్నారు.
4. 13వ ఈశాన్య రాష్ట్రాల అంతర్జాతీయ పర్యాటక ప్రదర్శనను కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఈ రోజు గ్యాంగ్ టక్ లో ప్రారంభిస్తారు.

--------------------------

**COUNTING**

బిహార్ లో 243 శాసన సభ స్థానాల్లో గట్టి భద్రతా ఏర్పాట్ల మధ్య ఓట్ల లెక్కింపు కొనసాగుతున్నది. ఇప్పటివరకు సమాచారాన్ని బట్టి ఆ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించే దిశగా సాగుతోంది. మహాఘట్బంధన్ పూర్తిగా వెనకబడి ఉంది. 243 స్థానాలకు గాను బీజేపీ 80, జేడీయు 83, ఎల్జేపీ ఆర్వీ 23, ఆర్జేడీ 36, కాంగ్రెస్ 6, ఇతరులు 15 చోట్ల ఆధిక్యంలో ఉన్నారు. ఉప ముఖ్యమంత్రులు, బీజేపీ అభ్యర్థులైన విజయ్ కుమార్ సిన్హా, సమ్రాట్ చౌదరి ముందంజలో ఉన్నారు. బీజేపీ అభ్యర్థి మైథిలి ఠాకూర్ అలీ నగర్ లో, బీజేపీ సీనియర్ నాయకులు మంగల్ పాండే శివాన్ లో ముందంజలో ఉన్నారు. రాఘోపూర్ లో ఆర్జేడీకి చెందిన తేజస్వీ ప్రసాద్ యాదవ్ తన సమీప బీజేపీ ప్రత్యర్థి సతీష్ కుమార్ కంటే

వెనకబడి ఉన్నారు. సీనియర్ బీజేపీ నాయకుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ గయా టౌన్ స్థానంలో ఆధిక్యంలో కొనసాగుతున్నారు. బిహార్ ఈ నెల 6, 11 తేదీల్లో రెండు దశలుగా సాగిన పోలింగ్ లో సగటున 67.13 శాతం ఓట్లు పోలయ్యాయి.

**NSD**

-------------------------

**COUNTING BYPOLL**

7 రాష్ట్రాల్లోని 8 శాసన సభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్నది. జమ్ము కశ్మీర్ లోని నగ్రోటా, బుడ్ గామ్, రాజస్తాన్ లో అంతా, జార్ఖండ్ లోని ఘట్సిలా, తెలంగాణలోని జూబ్లీహిల్స్, పంజాబ్ లోని తరన్ తరన్, మిజోరంలోని డంపా, ఒడిశాలోని నౌపడ శాసన స్థానాలకు ఉప ఎన్నిక జరిగింది.

మిజోరంలో మిజో నేషనల్ ఫ్రంట్ అభ్యర్థి డాక్టర్ ఆర్. లాల్ తంగ్లియాన డంపా స్థానంలో విజయం సాధించారు. జమ్ము కశ్మీర్ బుడ్ గామ్ స్థానంలో పీడీపీ అభ్యర్థి ఆగా సయ్యద్ మంతజిర్ మెహది ఆధిక్యంలో ఉండగా, నగ్రోటాలో బీజేపీ అభ్యర్థి దేవయాని రాణా విజయం సాధించారు. ఒడిశాలో నౌపాడ స్థానంలో బీజేపీ అభ్యర్థి జైయ్ డోలకియా, జార్ఖండ్ ఘట్సిలా స్థానంలో జేఎంఎం అభ్యర్థి సోమేష్ చంద్ర సోరెన్ ముందంజలో ఉన్నారు. తెలంగాణ జూబ్లిహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్తి నవీన్ యాదవ్, రాజస్తాన్ అంతాలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రమోద్ జైన్ భయ్యా, పంజాబ్ తరన్ తరన్ లో ఆమ్ ఆద్మీ అభ్యర్థి హర్మీత్ సింగ్ సంధు ముందంజలో ఉన్నారు.

**NSD**

-------------------------

**WORLD DIABETES DAY**

ఈ రోజు ప్రపంచ మదుమేహ దినాన్ని పాటిస్తున్నారు. మదుమేహ వ్యాధిని అరికట్టేందుకు తక్షణ సమన్వయ కార్యాచరణ చేపట్టాలని ప్రపంచ ఆరోగ్య సంస్థలోని దక్షిణాసియా ప్రాంత విభాగం పిలుపునిచ్చింది. దక్షిణాసియాలో ప్రస్తుతం 279 మిలియన్ల పెద్దలు అంటే ప్రపంచ

జనాభాలో దాదాపు మూడో వంతు మధుమేహ పీడితులున్నారని పేర్కొంది. డయాబెటిస్, అక్రాస్ లైఫ్ స్టేజెస్ అనేది ఈ సంవత్సరం ఇతివృత్తంగా ఉంది. బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు మధుమేహం విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలని ఈ ఇతివృత్తం సూచిస్తుంది.

**NSD**

**INDIA & SAUDI ARABIA**

భారత్ నుంచి మంచి నాణ్యత కలిగిన వస్త్రాల దిగుమతులను పెంచుకోవాలని సౌది అరెబియా భావిస్తున్నది. వస్త్రాల దిగుమతులను రెట్టింపు చేసుకునేందుకు వీలుగా ఉభయ దేశాల మధ్య ద్వైపాక్షిక ఒప్పందం తుది దశలో ఉంది. సౌది పరిశ్రమలు, ఖనిజ వనరుల శాఖ ఉప మంత్రి ఖలీల్ ఇబిన్ సల్మా నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం నిన్న ఉద్యోగ్ భవన్ లో మన టెక్స్ టైల్ శాఖ కార్యదర్శితో సమావేశమై చర్చలు జరిపింది.

**NSD**

**PM NEHRU**

ఈ రోజు దేశ తొలి ప్రధానమంత్రి  పండిట్ జవహార్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. 1889 నవంబర్ 14న పండిట్ నెహ్రూ అలహాబాద్ లో జన్మించారు.

**NSD**

**PREZ ARRIVAL**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆఫ్రికా దేశాల పర్యటన ముగించుకుని ఈ రోజు కొత్త ఢిల్లీ చేరుకున్నారు. రాష్ట్రపతి అంగోలా, బోట్స్వానాలో పర్యటించారు.

**NSD**

**US INDIA TRADE**

భారత్, అమెరికా దేశాల మధ్య కొనసాగుతున్న వాణిజ్య చర్చల్లో సానుకూల ప్రగతి ఉన్నట్టు ఆ దేశ సీనియర్ అధికారి సంకేతాలిచ్చారు. ఈ ఏడాది చివరి నాటికి ఒప్పందం

కుదరవచ్చునని తెలిపింది. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నదనే ఆందోళన నేపథ్యంలో సుంకాలు, మార్కెట్ యాక్సెస్ మధ్య సంతులనం సాధించే దిశగా ఉభయ పక్షాల మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు సాగుతున్నాయి. భారత్ పక్షాన తన జోక్యంతో భారత్ నుంచి అమెరికాకు వచ్చే దిగుమతులపై సుంకాలను తగ్గించే అవకాశం ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచన ప్రాయంగా తెలిపారు.

**NSD**

**IRAN DISMISSED G7'S STATEMENT**

ఉక్రెయిన్ పై రష్యా సాగిస్తున్న యుద్ధంలో తమ దేశం సైనిక సహాయం అందిస్తున్నదని జీ7 కూటమి చేసిన ఆరోపణను ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మైల్ భాగేయి ఖండించారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తీర్మానాలకు కట్టుబడి ఉండాలని కోరారు. ఐక్యరాజ్య సమితి ఆంక్షలకు కట్టిబడి ఉండాలని అమెరికాతో ప్రత్యక్ష చర్చలు సాగించాలని జీ7 ఇరాన్ ను కోరింది.

**NSD**

**JAISHANKAR ANTONIO**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ న్యూయార్క్ లో ఈరోజు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ తో సమావేశమయ్యారు. వర్తమాన, భౌగోళిక పరిస్థితులను, బహుళ పక్ష విధానంతో ముడిపడిన అంశాలను గురించి ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శితో చర్చించినట్లు డాక్టర్ జైశంకర్ సామాజిక మాధ్యమంలో తెలిపారు. పలు ప్రాంతీయ అంశాలపై సమితి దృక్పథాన్ని ఆయన అభినందించారు. భారతదేశ అభివృద్ధి విషయంలో నిరంతర మద్దతు అందిస్తున్నందుకు గుటెరస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

**NSD**

**INTERNATIONAL GITA MAHOTSAV**

లెబనన్ రాజధాని బీరూట్ లో జరిగిన అంతర్జాతీయ యోగా మహోత్సవంలో సుమారు 200 మంది పాల్గొన్నారు. బీరూట్ లోని లెబనీస్ నేషనల్ థియేటర్ లో జరిగిన కార్యక్రమంలో లెబనన్ లోని భారత రాయబారి నూర్ రహ్మాన్ షేక్ గీతా మహోత్సవ ప్రాధాన్యాన్ని వివరిస్తూ 2025 ఏప్రిల్ లో యునెస్కోలోని వరల్డ్ రిజిస్టర్ ఆఫ్ మెమోరిలో భగవత్ గీత నమోదైందని అన్నారు. భగవత్ గీత శతాబ్దాలుగా ప్రపంచానికి స్ఫూర్తిని పంచుతున్నదని, గీతలోని కరుణ, వివేకం, ధర్మవర్తన వంటి విశ్వజనీనమైన విలువలు మానవ నాగరికత వికాసానికి దోహద పడుతున్నాయని నూర్ రహ్మాన్ షేక్ అన్నారు.

**NSD**

## IND- FRANCE EXERCISE GARUDA

ఈ నెల 16 నుంచి 27 వరకు ఫ్రాన్స్ భారత ద్వైపాక్షిక వైమానిక విన్యాసాల కోసం భారత వైమానిక దళం మాంట్ డీ మర్సన్ ఎయిర్ బేస్ చేరుకుంది. ఈ విన్యాసాలకు గరుడ అని పేరు పెట్టారు. ఫ్రాన్స్ భారత దేశాల మధ్య రక్షణ సాంకేతిక పరిజ్ఞానం, భద్రత అంశాల్లో ఉభయ దేశాల మధ్య సైనికపరమైన వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ విన్యాసాలు జరగనున్నాయి. ఉభయ దేశాల వాయుసేన నైపుణ్యం, సామర్థ్యం ఈ విన్యాసాల్లో ప్రదర్శితమవుతుందని మన వాయుసేన సామాజిక మాధ్యమంలో తెలిపింది.

**NSD**

### INTERNATIONAL TOURISM MART

13వ ఈశాన్య రాష్ట్రాల అంతర్జాతయ పర్యాటక ప్రదర్శనను కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఈ రోజు గ్యాంగ్ టక్ లో ప్రారంభిస్తారు. ఈశాన్య రాష్ట్రాల పర్యాటక శాఖల మంత్రులతో పాటు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్న సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ థమాంగ్, అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రేమఖండ్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేందుకు ఈశాన్య రాష్ట్రాలలో ఉన్న అవకాశాల గురించి ప్రధానంగా ఈ కార్యక్రమంలో వివరిస్తారు.

**NSD**

**NEELAM MP-I**

**14.11.2025**

**PM NEHRU**

Prime Minister Narendra Modi has paid tribute to former Prime Minister Pandit Jawaharlal Nehru on his birth anniversary. In a social media post, the Prime Minister paid tribute to the first Prime Minister of the country. Pandit Nehru was born was born on November 14, 1889 in Allabahad.

**<><>BHANU/0740**

The 44th India International Trade Fair-IITF will begin at Bharat Mandapam in New Delhi, today. Minister of State for Commerce and Industry, Jitin Prasada will inaugurate the Trade fair. The theme for this year's fair is- Ek Bharat-Shreshtha Bharat. Our correspondent reports that Uttar Pradesh, Rajasthan, Maharashtra, and Bihar are the partner states of the International event, while Jharkhand is the focus State. Twelve countries, including, United Arab Emirates, China, Iran, South Korea, and Egypt, are participating in this 14-day International Trade fair.

**<><><>**

Union Tourism and Culture minister Gajendra Singh Sekhawat will inaugurate the 13th edition of the International Tourism Mart, for the North Eastern Region in Gangtok today. Chief Minister of host state Sikkim Prem Singh Tamang, Chief Minister of Arunachal Pradesh Pema Khandu and the Tourism ministers of North Eastern states will be present at the program. The International Tourism Mart is an annual flagship event of the Ministry of Tourism, designed to showcase the tourism potential of the North Eastern Region to both domestic and international audiences.

**<><><>**

**BHUVNESH DP -II 14.11.2025**

**INDIA & SAUDI ARABIA**

India and Saudi Arabia are very close in finalising an agreement to double the bilateral textile trade, with officials saying Riyadh is looking to scale up imports of India's high-quality fabrics. Both sides are exploring ways to raise India's share through collaborative programmes, duty reductions and product-specific partnerships.

A high-level Saudi delegation led by Vice Minister of Industry and Mineral Resources Khalil ibn Salamah met India's Textile Secretary at Udyog Bhawan yesterday to advance cooperation in the sector.

India is the second-largest supplier (USD 517.5 million) to Saudi Arabia's textile and apparel sector, capturing an 11.2 per cent share of Saudi Arabia's total textile and apparel imports in 2024.

The ministry highlighted the potential for deeper collaboration in man-made fibre (MMF) and technical textiles, areas where India is expanding rapidly and Saudi Arabia has an advantage as a petrochemical hub.

**<><><> SUDHA / ANI/ 1053 HRS**

**NEELAM MP-II 14.11.2025**

**US INDIA TRADE**

Washington has signaled progress in trade negotiations with India, with a senior US official citing a lot of positive developments and suggesting a deal could emerge before the end of the year. Talks are focused on a reciprocal trade agreement to balance tariffs and market access, alongside concerns over India’s purchases of Russian oil.

The official highlighted improvements on the Russian oil front while noting more work remains. The announcement comes amid Washington’s broader trade efforts, including finalized preliminary deals with Argentina, El Salvador, Ecuador, and Guatemala, as well as discussions with Vietnam, Indonesia, and Switzerland.

US President Donald Trump indicated potential tariff reductions on Indian imports as Sergio Gor assumes his role as ambassador to India. US-India trade reached around 190 billion dollars in 2024, with both nations aiming to boost bilateral commerce.

**NANDINI/ANI/0730 HRS**

**NEELAM MP-I 14.11.25**
**PREZ ARRIVAL**

President Droupadi Murmu has arrived in New Delhi after concluding

her two-nation State Visit to Africa. During her visit, the President visited Angola and Botswana.

**<><>BHANU/0718**

**NEELAM MP-II 14.11.2025**

**IND- FRANCE EXERCISE GARUDA**

An Indian Air Force (IAF) contingent has arrived at Mont-de-Marsan Air Base in France to take part in the bilateral air exercise Garuda-2025, scheduled from November 16 to 27 .

The exercise comes amid a history of close military collaboration between India and France, which share a strategic partnership covering all aspects of bilateral cooperation, including defence, technology, and security. The IAF said on a social media platform that Garuda 25 will showcase the professionalism and operational capabilities of both forces. The exercise will see Su-30 MKI jets of the IAF operating alongside Rafale fighters of the French Air and Space Force in a simulated combat environment, aimed at enhancing interoperability, exchanging best practices, and strengthening defence cooperation between the two air forces.

**NANDINI/ANI/0734 HRS**

**NEELAM MP-I 14.11.2025**

**JAISHANKAR ANTONIO**

External Affairs Minister Dr S Jaishankar today met United Nations Secretary-General António Guterres in New York. In a social media post, Dr Jaishankar valued the UN Secretary-General's assessment of the current global order and its implications for multilateralism. He also appreciated his perspectives on various regional hotspots. The External Affairs Minister also thanked Mr Guterres for his clear and consistent support for India's growth and development.

**<><>SHIVANG/0827**

**NEELAM MP- II 14.11.2025**

## IRAN DISMISSED G7’S STATEMENT

Iranian Foreign Ministry spokesman Esmaeil Baghaei dismissed the G7’s latest statement as baseless and irresponsible. The G7 had accused Iran of supplying military support to Russia in the Ukraine war and urged Tehran to comply with UNSC resolutions, the NPT, and fully cooperate with the IAEA, including allowing inspections. The G7 also called on Iran to engage in direct talks with the US and abide by UN sanctions reinstated through the snapback mechanism. Baghaei condemned the G7 for backing what he called illegal efforts by the US and E3 to restore sanctions, and criticized them for ignoring alleged Israeli-US attacks on Iran’s peaceful nuclear facilities. He also rejected accusations related to the Ukraine conflict, reiterating Iran’s opposition to the war and support for dialogue.

**NANDINI/IANS/0804 HRS**

**BHUVNESH DP -II 14.11.2025**

## WORLD DIABETES DAY

On the occasion of World Diabetes Day, The World Health Organization's South-East Asia Region issued a renewed call for urgent and coordinated action to tackle the rising burden of diabetes, which now affects more than two hundred and seventy nine million adults in the region-nearly one-third of the global total. This year's theme is -Diabetes across life stages'' emphasises the need for equitable and age-appropriate care from childhood to old age.Dr. Catharina Boehme, Officer-in-Charge for WHO South-East Asia, said that diabetes continues to pose a serious challenge due to late diagnosis, insufficient treatment, and poor control of blood glucose levels. She highlighted that only one in three adults with diabetes across the region receives treatment, and fewer than 15 per cent manage to keep their blood glucose adequately controlled.According to the WHO, children living with diabetes need timely and tailored support at home and in school, pregnant women require proper management to safeguard their own health and that of their babies, and older adults need continuous guidance to manage their condition and prevent life-threatening complications.While type 1 diabetes cannot be prevented, Boehme reiterated that it can be effectively managed, while the risk of type 2 diabetes can be reduced through regular physical activity, balanced diet,

and avoidance of tobacco and alcohol, proper medication and lifestyle changes can help prevent complications in those already diagnosed.

<><><> SUDHA/ANI/1115HRS

**SHUKLA:ABHISHEK MEP 14.11.2025**
**COUNTING BYPOLL (1130 hrs)**

The counting of votes is also underway for by-elections to eight assembly constituencies spread over 7 States. These constituencies are Budgam and Nagrota in Jammu and Kashmir, Anta in Rajasthan, Ghatsila in Jharkhand, Jubilee Hills in Telangana, Tarn Taran in Punjab, Dampa in Mizoram and Nuapada in Odisha.

In Mizoram, Mizo National Front candidate Dr. R. Lalthangliana has won Dampa seat. He defeated his nearest rival and Zoram People's Movement candidate Vanlalsailova by a margin of 562 votes.

In Jammu & Kashmir, BJP candidate Devyani Rana is leading in Nagrota seat, while PDP candidate Aga Syed Muntazir Mehdi is leading in Budgam.

In Odisha, BJP candidate Jay Dholakia is leading in Nuapada.

In Jharkhand, JMM candidate Somesh Chandra Soren is leadin in Ghatsila.

In Telangana, Congress candidate Naveen Yadav V is leading in Jubilee Hills seat.

In Rajasthan, Congess candidate Pramod Jain Bhaya is leading in Anta.

In Punjab, Aam Aadmi Party candidate Harmeet Singh Sandhu is leading in Tarn Taran.

**Ashok Shukla/1130 hrs**

**SHUKLA :: ABHISHEK MEP 14.11.25**
**COUNTING (1112 hrs)**

The counting of votes is underway for all 243 assembly seats in Bihar amid tight security. Trends available so far, indicate that National Democratic Alliance (NDA) is heading towards a landslide victory in the state assembly polls. Mahagathbandhan seems to be performing badly.

Trends are available for all 243 seats.

BJP is leading 80, JDU in 83, LJP (RV) in 23, RJD in 36, Congress 6

and Others 15.

Both Deputy Chief Ministers and BJP candidates Vijay Kumar Sinha and Samrat Choudhary are leading. Maithili Thakur of BJP is also leading in Alinagar seat, and senior BJP leader Mangal Pandey is leading in Siwan. **Tejashwi Prasad Yadav of RJD is trailing behind Satish Kumar of BJP in Raghopur.** Senior BJP leader Dr. Prem Kumar is leading in Gaya Town.

243 Returning Officers (ROs) are overseeing the process, assisted by 243 Counting Observers, in the presence of contesting candidates and their authorised agents. Over 18,000 counting agents appointed by candidates are monitoring the counting process to ensure fairness and transparency.

Bihar had registered a historic voter turnout of 67.13 per cent in the elections to the 243-member assembly in two phases on November 6 and November 11.

Adequate number of Central Armed Police Force (CAPF) and personnel of the Bihar Police have been deployed across the state to ensure smooth counting, and prevent any untoward incident. 106 companies of security personnel from outside the state have also been deployed.

A two-tier security has been ensured at the counting centres. While the inner tier has been assigned to the CAPF, state police have been deployed at the outer rung. Besides, 24/7 CCTV surveillance and other security provisions are in place.

Official results will be available on the Election Commission of India's results portal - https://results.eci.gov.in.

The Commission has advised the public and media to rely only on the official ECI portal for accurate and verified updates, warning against misinformation from unofficial sources.

TV channels and digital media platforms have also been cautioned to ensure accuracy in reporting.**ASHOK SHUKLA/AGENCIES/ NET/1112**

**BHUVNESH DP -II 14.11.2025**

**INTERNATIONAL GITA MAHOTSAV**

Over 200 people participated in the International Gita Mahotsav 2025 organised by the Indian Embassy in Beirut at the Lebanese National Theatre.

Addressing the event, Indian Ambassador to Lebanon, Noor Rahman Sheikh, highlighted the significance of Gita Mahotsav. He noted that the Bhagavad Gita, inscribed in the United Nations Educational, Scientific and Cultural Organisation's (UNESCO) World Register of Memory in April 2025, has nurtured human civilisation and consciousness for centuries and continues to inspire the world with its universal message of wisdom, compassion and righteousness.The members of the Indian community and the Embassy also shared their thoughts on the Gita, including recitations of famous shlokas.

According to the Indian Embassy in Beirut, speaking on the occasion, Digambar Patra, Professor at American University of Beirut and Lebanese Yoga Instructor Donia Nijjar emphasised the relevance of the Gita in people's lives.

The Ministry of External Affairs (MEA) mentioned that the year 2025 marked the 71st year of establishment of historically friendly diplomatic relations between India and Lebanon.There are around 2000 Indian community members in Lebanon.

<><><> SUDHA/NET/1140HRS